ChimataMusic.com

# పూచే పూల లోన..

**చిత్రం:** గీత (1973)

**పాడినవారు:** S P బాలు

**గీతరచయిత:** G K మూర్తి

**సంగీతం:** K V మహదేవన్

---

**పల్లవి:**

పూచే పూల లోన.. వీచే గాలిలోన
నీ అందమే దాగెనే.. నీ అందెలే మోగెనే॥

పూచే పూల లోన.. వీచే గాలిలోన
నీ అందమే దాగెనే.. నీ అందెలే మోగెనే॥

ఓ చెలీ.. ఓ చెలీ..

**చరణం 1:**

నా ఊహలో నీవు ఉయ్యాలలూగేవు..
నా ఊపిరై నీవు నాలోన సాగేవు..
నీవు నా సర్వమే.. నీవు నా స్వర్గమే
నీవు లేకున్న ఈలోకమే.. శూన్యమే॥

పూచే పూల లోన.. వీచే గాలిలోన
నీ అందమే దాగెనే.. ఏ.. ఏ.. నీ అందెలే మోగెనే!!

ఓ చెలీ.. ఓ చెలీ..

**చరణం 2:**

ఎన్నో జన్మల బంధము మనది..
ఎవ్వరు ఏమన్న ఇది వీడనిది..
నీవు నా గానమే.. నీవు నా ధ్యానమే
నీవు లేకున్న ఈలోకమే.. శూన్యమే!!

పూచే పూల లోన.. వీచే గాలిలోన
నీ అందమే దాగెనే.. ఏ.. ఏ.. నీ అందెలే మోగెనే..

ఓ చెలీ.. ఓ చెలీ..